తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్
గురువారం 11 డిసెంబర్ 2025
పేజీలు : 08




## జీపీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

- ర్యాండమేజేషన్ ప్రక్రియలో పాల్గొన్న కలెక్టర్ ఎన్నికల పరిశీలకులు..

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 10(జనంసాక్షి): జిల్లాలో ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల సమక్షంలో బుధవారం రాండమైజేషన్ నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది విధుల కేటాయింపులో రెండవ విడతలో 3వ ర్యాండమైజేషన్, మూడవ విడతలో 2వ ర్యాండమైజేషన్, మైక్రో అబ్జర్వర్ల రెండవ ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని ఎంపిక చేయడమైనదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నియమావళి ననుసరించి ఎన్నికల పి ఓ., ఓ.పీ.ఓ లు, మైక్రో అబ్జర్వర్ ల ర్యాండమైజేషన్ జరిగింది. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు శ్రీమతి బాలమాయాదేవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలోని రెండవ విడత లో దుగ్గొండి,గీసుకొండ, నల్లబెల్లి, సంగెం, మూడవ విడతలో ఖానాపూర్, చెన్నారావు పేట, నర్సంపేట, నెక్కొండ మండలాల వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను, మిగతా 6లో..

## పంచాయతీ ఎన్నికల వెబ్ కాస్టింగ్‌ను నిశితంగా పరిశీలించాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్ రూరల్, డిసెంబర్10 (జనంసాక్షి) : గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత ఎన్నికలు జరగనున్న పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ తీరును నిశితంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణను,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణ విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో మిగతా 6లో..

## పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- తేలనున్న అభ్యర్థుల భవితవ్యం



ఖానాపూర్ డిసెంబర్ 10 (జనం సాక్షి) : పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎన్నికల సామాగ్రి వితరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని 168 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 412 మంది సిబ్బందికి ఒక్కో పోలింగ్ కేంద్రానికి 117 పరికరాల చొప్పున అందజేశారు. పరికరాలతో పాటు సిబ్బందిని ప్రత్యేక వాహనాలలో ఆయా కేంద్రాలకు తరలించారు. ఎన్నికల నిర్వహణ పోలింగ్ కేంద్రాలలో పిఓ, ఏపిఓలు పూర్తి బాధ్యత వహిస్తూ ఎన్నికలు నిర్వహించవలసిందిగా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల లు ఆదేశించారు. అలాగే మండలంలో 25 గ్రామపంచాయతీలు 192 వార్డులకు ఎన్నికలు నిర్వహించనుండగా 11423 మంది పురుషులు, 12,234 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రత్యేక అధికారి జీవరత్నం తెలిపారు. గత వారం రోజులుగా ఉత్కంఠగా కొనసాగిన ఎన్నికల పర్వం అభ్యర్థుల భవితవ్యం నేటితో తేలనుంది.

## పల్లె కథ మారిందా? పాశిమొఖమేనా?

**భీమదేవరపల్లి, డిసెంబర్10(జనం సాక్షి) : పల్లె కథ మారిందా?.. అంటే లేదు అనే సమాధానం వస్తుంది. భారత ప్రజాస్వామ్యానికి పునాది గ్రామాలే అని పదేపదే చెబుతాం. కానీ స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏళ్ల తరువాత కూడా పల్లె ముఖం మారింది? లేక పాశిమొఖమేనా?అన్న ప్రశ్న పల్లె ప్రతీ వీధిలో వినిపిస్తోంది. గ్రామాల రాజకీయాల వైపు విమర్శనాత్మక ప్రత్యేక కథనం..**



పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామం మొత్తం పండగ వాతావరణం, హామీలు,పోస్టర్లు,పార్టీ పెద్దల సందర్శనలు.. అయితే ఆ హామీలలో 70 ఏళ్లుగా మారింది ఏముంది? మంచినీరు, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు, ఇవన్నే తిరిగి తిరిగి చెప్పుకుంటూ కాలం గడిచిపోయింది. నెలకు స్వల్ప గౌరవ వేతనం తీసుకునే సర్పంచ్లు ఐదేండ్లలో కొత్త ఇళ్లు, కొత్త వాహనాలు, భూములు మరి రోజూ కష్టపడే కూలీల పరిస్థితి మాత్రం ఎందుకు క్షీణిస్తోంది? ఇదే గ్రామ ప్రజలకు పెద్ద ప్రశ్న.

ఎన్నికల సమయంలో యువత ఉత్సాహం ఉరకలేస్తోంది. అయితే ఆ జోష్ అభివృద్ధి కోసం ఐదేండ్లలో ఒక్కరోజైనా కష్టపడిందా? సమస్యలపై అడిగిందా? నెట్టినదా? సెల్ఫీలు, మద్యం సమావేశాలకే పరిమితమైందా? దేశంలో ఎన్నో గ్రామాలు సుపరిపాలనకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. అలాంటి పోటీ మన పల్లెలు ఎన్ని చేస్తున్నాయి? ఫండ్స్ రాలేదు అందుకే పనులు జరగలేదు" అన్న మాటకు ఇప్పుడెవరూ నమ్మకం పెట్టుకోవడం లేదు. గ్రామ దేవాలయానికి చందా తీసి కట్టిస్తారు.. కానీ పాఠశాల కోసం ఎన్ని అడుగులు వేస్తున్నారు? ఇంట కనబడకపోయినా ఒళ్ళుచూడటం మాత్రం తగ్గలేదు. అస్పృశ్యత, మత విద్వేషాలు ఇంకా పల్లెలను పట్టి పీడిస్తున్నాయి. మనుషుల మధ్య గోడలు పెంచితే అభివృద్ధి ఎలాఉంటుంది?

ఓటు కేవలం కులం, మతం ఆధారంగా కాదు. గత పనితీరు, నిజాయితీ, గ్రామాభివృద్ధి పట్ల నిబద్ధత ఇవే ప్రమాణాలు కావాలి. పల్లె ముఖం కడిగిందా? లేక పాశి మొఖంతోనే తన గతానికే పరిమితమై ఉందా? ఓటు వేయడానికి ముందుగా గ్రామం భవిష్యత్తు కోసం ఒక్కసారి ఆలోచించి నేడు ఓటు వెయ్యండి



### మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు
## కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

- స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం
- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్

ములుగు ప్రతినిధి, డిసెంబర్ 10(జనంసాక్షి) : గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ అన్నారు. ములుగు జిల్లా పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్‌లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశాం అని తెలిపారు. మిగతా 6లో..

# కోనాపురం కాంగ్రెస్ అభ్యర్థికి రూ.50 వేల విరాళం

### అందజేసిన చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి



**చెన్నారావుపేట, డిసెంబర్ 10(జనం సాక్షి)** మండలంలోని కోనాపురం గ్రామ కాంగ్రెస్ సర్ప ంచ్ అభ్యర్థి మైదం రాకేష్ గెలుపును ఆకాంక్షిస్తూ రూ. 50 వేలను చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు జల్లి గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి విరాళ ంగా అందించారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాకేష్ కు గ్రామంలో మంచి పేరు ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ జనరల్ రిజర్వ్ కావడంతో అందరి సహాయ సహకారాలతో అధికార పార్టీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచాడన్నారు. గ్రామస్తులందరి సహకారంతో కోనాపురం గ్రామ సర్పంచ్ గా గెలిచి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ రూ.50 వేలను విరాళంగా రాజేష్ కు అందించినట్లు దాత తొగరు చెన్నారెడ్డి తెలిపారు.

# నాయకురాలుని కాదు మీ సేవకురాలిని

### కొన్నే సర్పంచ్ అభ్యర్థి కోడూరు స్వర?లత శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట డిసెంబర్ 10 ( జనం సాక్షి):** చిన్నపాటి నుంచే మీలో ఒకడిగా పెరిగి, మన ఊరి ప్రతి సమస్యను దగ్గరగా చూసుకున్న నేనుఈరోజు మీ ముందుకు వచ్చి, మీ అందరితో కలిసి నడుస్తూ, మన ఊరి అభివృద్ధికి నా వంతు సేవ చేస్తానని నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తానని మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు కి వేసి నన్ను గెలిపిం చండని బచ్చన్నపేట మండలంలోని కొన్నే సర్పంచ్ గా పోటీ చేస్తున్న కోడూరు స్వర?లత శివకుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూమన ఊరి సమస్యలన్ని మనం కలిసి పరిష్కరించుకుందాంఅని ఎటువంటి సమస్య వచ్చినా, ఈ ఊరికి నేను అండగా ఉంటానని మీరు ఒక అవకాశాన్ని ఇస్తే,మన ఊరిని మనమంతా కలిసి కాపాడుకుని, అభివృద్ధి దారిలో దింపుతానని ఆమె ఓటర్లను అభ్యర్థించారు

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### కామిడీ స్వప్న శ్రీనివాస్



**బచ్చన్నపేట డిసెంబర్ 10 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని నారాయ ణపురం కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ గ పోటీ చేస్తున్న నన్ను ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించలని స్వప్న శ్రీనివాస్ అన్నారు. బుధవారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూ గతంలో మా నాన్న సర్పంచిగా చేశారని గత పది సంవత్సరాలుగా రాజకీయ అనుభవం ఉన్న నన్ను మీ నాయకునిగా కాకుండా గ్రామ సేవకునిగా గుర్తించి గ్రామపై పట్టున్న వ్యక్తిగా గ్రామ సమస్యలపై నిరంతరం పర్య వేక్షణ చేస్తున్న నన్ను ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని అన్నారు. స్థానికంగా ఉంటూ డ్రైనేజీ. వీధిలైట్లు. త్రాగు నీటితో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు

# గ్రామాల అభివృద్ధి కోసం సహకరించాలె

### కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలె

### ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**గ్రామాల అభివృద్ధి కోసం సహకరించాలె కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలె అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.భూపాలపల్లి మండలంలోని నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, పంబాపూర్, దూదేకులపల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.

## సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు



**నేరడిగొండ డిసెంబర్10(జనంసాక్షి):**మండల కేంద్రంలో జడ్పీ ఎస్ హెచ్ మైదానంలో బాల బాలికల ఎంపిక పోటీలు బుధవారం రోజున జరిగాయి.ఇందులో భాగంగా సుమారు150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జెడ్పిహెచ్ఎస్ ప్రధానో పాధ్యాయరాలు పద్మ పాల్గొని పోటీలను ప్రారంభించారని జిల్లా సాఫ్ట్ బాల్ ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్ పేర్కొన్నారు.ఈ క్రీడా భాగంలో 20 మంది బాలురు 20 మంది బాలికలను ప్రాబబుల్స్ కు ఎంపిక చేశారు.ఇందులో వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చి 16 బా లుర జట్టు 16 బాలికల జట్టును ఎంపిక చేస్తారాని కోచ్ రాధే శ్యామ్, అనిల్ ఎన్ఐఎస్ కోచ్ అఖిల తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఈటి లు మమత మణిరజ్ నాగరాజు రాజు రవికాంత్ మనోహర్ సీనియర్ క్రీడాకారులు గణేష్ నవీన్ మదన్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో ఏకగ్రీవల జోరు



**నెరడిగొండ డిసెంబర్10(జనంసాక్షి):**ప్రతి గ్రామాలు ఐక్యంగా ఉండి బిఆర్ఎస్ వైపు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు.బుధవారం రోజున బోథ్ నియోజకవర్గంలో జోరందుకున్న బిఆర్ఎస్ పార్టీ ఏకగ్రీవ సర్పంచ్లు మండలంలోని ఎమ్మెల్యే నివాసంలో కుంటాల కె గ్రామస్తులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్నికైన నూతన సర్పంచ్ రాథోడ్ సావిత్రి కి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెలు ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషం.ఇలానే ప్రతి గ్రామ ఐక్యంగా ఉండి ఏకగ్రీవల వైపు అడుగులు వేస్తూ గ్రామ పంచాయతీ అభివృద్ధి బాటలు వేయడం చాలా మంచి ఆలోచన అని అన్నారు.కుంటాల గ్రామ అభివృద్ధి నావంతు కృషీ ఎప్పుడూ ఉంటుందని అన్నారు.గ్రామంలో సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు 8 మంది వార్డు సభ్యులు సర్పంచ్ రాథోడ్ సావిత్రి ప్రేమ్సింగ్,ఉప సర్పంచ్ శ్రీనివాస్,వార్డు సభ్యులు చీటి రాజు ఎల్లుల లలిత పులడి నవీన బంక సరిత శ్రీనివాస్ రాథోడ్ ఆడే ప్రేమ్ సింగ్ బట్టు స్వప్న ఆడే సవిత ఏక్రీవంగా ఎన్నికయ్యారు.వీరందరికీ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. వీరితో పాటు గ్రామస్తులు, యూత్ సభ్యులు ఉన్నారు.

## సర్పంచ్ బరిలో ఉన్నత విద్యావంతులు

### ఊరి కోసం యువత ముందడుగు

### కాకొండ లో మౌనిక

### ముస్త్యాలపల్లిలో వెంకటేష్



**నడికూడ, డిసెంబర్ 10 (జనం సాక్షి) :**రాజకీయాలకు అతీతంగా తమ గ్రామాల బాగు కొరకు యువత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ బరిలో నిలుస్తున్నారు. మండలం లోని కౌకొండ గ్రామంలో బీటెక్ విద్యార్థిని చుక్క మౌనిక నవీన్, ముస్త్యాలపల్లి గ్రామం లో ఎల్.ఎల్.బి గ్రాడ్యుయేట్ మేక మల్ల వెంకటేష్ తమ తమ గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజాసేవ అనేది బాధ్యతగా భావించి డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవడం కాకుండా ఆదర్శ గ్రామాలు గా తీర్చి దిద్దేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. 60 ఏళ్లుగా గ్రామాలు కనీస సౌకర్యాలు లేకుండా అనేక సమస్యలతో కొట్టుమి ట్టాడుతు న్నాయని అన్నారు. గ్రామాల్లోని యువతతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం తమ తమ గుర్తుల పై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

## తాడిచర్ల సర్పంచ్ ఎన్నికలలో ముదిరాజ్ ల ఓట్లే కీలకం



**మల్హార్,డిసెంబర్10(జనం సాక్షి)** మల్హా ర్ రావు మండలంలో నా మినేషన్ల ఉప సంహరణ అనంతరం సర్పంచ్ బరిలో 42 మంది, వార్డు మెంబర్స్ బరిలో 237 మందిపోటీలో ఉన్నారు. రెండు గ్రామ పంచాయతీ సర్పం చ్లు దుబ్బపేట మరియు చిన్న తుండ్ల ఏకగ్రీవం కాగా 26 వార్డులు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు అని అధికారులు తెలిపారు.మండలం లో మేజర్ గ్రామ పంచాయతీ ఐన తాడిచర్ల లో దాదాపు అరువేల పై చిలుకు ఓటర్లు ఉండగా, ముదిరాజ్ కులస్తుల ఓట్లు సుమారుగా వెయ్యి కి పైగా ఉన్నాయి. తాడిచర్ల సర్పంచ్ఎన్నికలవిజయంలోముదిరాజ్‌లఓట్లు కీలకం కానున్నాయి.

## అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులు ప్రారంభం

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 10 (జనం సాక్షి)** అమ్మవారిపేట సమ్మ క్క సారలమ్మ అభివృద్ధి కమిటీ అభివృద్ధి పనులు బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా క్లీన్ అండ్ గ్రీన్ కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కోడూరు బిక్షపతి, స్థానిక కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ రావుమరియు డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి చైర్మన్ కోడూరు బిక్షపతి, ఆర్గనైజర్ దాసి రామ్ దేవ్, కోశాధికారి బైరి నాగరాజు, బైరి హరినాథ్, ప్రచార కార్యదర్శి అవును రామ్మూర్తి ప్రజాపతి, కుమార్ స్వామిబాయికాడి, ఆవు నూరి నాగరాజు, పూజారి శ్యా మ్, ఆవునూరి రవి, శీను తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల నిర్వహణకై పకడ్బందీ ఏర్పాట్లు

## బందోబస్తుకు 2000 మంది పోలీసులు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 10 (జనం సాక్షి**పంచాయితీ మొదటి విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ మండలాల్లో జరిగే మొదట విడత గ్రామ పంచాయితీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం 2వేలకు పైగా పోలీసులను వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపిలతో పాటు ఐదుగురు అదనపు డిసిపిలు, 13మంది ఏసిపిలు, 28మంది ఇన్స్పెక్టర్లు,122 మంది ఎస్.ఐలు, 412 మంది ఏ.ఎస్.ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు 1154,హొంగార్డ్స్ 285 మంది వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని. ఎన్నిక వేళ అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించడం జరిగిందని, ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసిపి స్థాయి అధికారిని ఇంచార్జ్‌గా వుంటారని. రూటు మొబైల్స్ టీంలు, షాడో పార్టీలు,ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్.ఐ/ఏ. ఎస్.ఐతో పాటు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హొంగార్డులు విధులు నిర్వహిస్తారని,ఓటర్ల లెక్కింపు సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్ బ ృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.ఎన్నిక నియామావళి అమలు నాటి నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. అలాగే గ్రామాల్లోను ముమ్మరంగా తనిఖీ నిర్వహించడం ద్వారా 6లక్షల04వేల రూపాయలతో పాటు,120 కేసుల్లో సుమారు 10లక్షల69 వేల రూపాయల విలువ గల మద్యం సీసాలు, 46కేసుల్లో ఒక లక్ష 19వేల రూపాయల విలువగల 322 లీటర్ల గుడుంబాతో పాటు లక్ష రూపాయల విలువ గంజాయిని పోలీసులు వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకోవడం జరిగిందని. ఎన్నిక సందర్భంగా లైసెన్స్ కలిగి వున్న మొత్తం 156 తుపాకులను స్వాధీనం చేసుకోవడంతో పాటు, గతంలో ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వ్యక్తులు రౌడీ షీటర్లు, అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి 384 కేసుల్లో మొత్తం 2,205 మందిని బైండోవర్ చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.ఎన్నిక వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమచారం అందితే తక్షణమే పోలీసులకు సమచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

**- పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన సిపి**

గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల సందర‌రేగా చిల్పూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులతో కలసి సందర్శించారు.

# పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**ఖానాపూర్ డిసెంబర్ 10 (జనం సాక్షి)**మొదటి విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర‌రేగా కలెక్టర్ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు పలు దిశ నిర్దేశం చేశారు. అందరూ ప్రశాంతంగా ఉండి, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఓపికగా ఉండాలని అన్నారు. అన్ని ఫారములను తప్పులు లేకుండా పూరిస్తూ, ఓటింగ్ సరళి వివరాలను పంపాలని చెప్పారు. ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియలు పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. కౌంటర్ల వారీగా తిరుగుతూ, అన్ని పోలింగ్ ప్రతులు, ఫారములు, ఇతర ఎన్నికల సామాగ్రి ఆయా రూట్ల, పోలింగ్ కేంద్రాల వారిగా అందయో లేదో ఎన్నికల విధులు నిర్వహించబోయే అధికారులను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సమయానికి భోజనం అందించాలని అన్నారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలను తీసుకున్నామని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, ఆర్డీఓ రత్న కళ్యాణి, డీఈవో భోజన్న, తహసిల్దార్ సుజాత, ఎంపీడీఓ రమాకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆదరించండి



**బెల్లంపల్లి, డిసెంబర్ 10, (జనంసాక్షి)** బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని బెల్లం పల్లి నియోజ కవర్గం నెన్నెల మండల కేంద్ర స్వత ంత్ర అభ్యర్థి దుగ్యాల బాపు కోరా రు. బుధవారం ఆయన నెన్నెల మండల కేంద్రంలో ప్రచార జోరును పెంచారు. మంగళవారం మేనిఫెస్టో విడుదల చేసిన ఆయన మేనిపెస్టో అంశాలను ప్రజలకు వివరించి తాను గెలిస్తే చేసే అభివ ృద్ధి, సంక్షేమ పనులను ఓటర్లకు వివరించారు. తాను గెలిచాక ఇచ్చిన హామీల్లో ఏఒక్క హామీని నెరవేర్చలేక పోయినా తనకు ఉన్న రెండు ఎకరాల భూమి గ్రామపంచాయతీకి రాసిస్తానని ఇంటింటికి, షాపుల్లో తిరిగి ప్రచారం చేశారు. బ్యాట్ గుర్తును గుర్తుం చుకోవాలని చెబుతూ ప్రచారం ముమ్మరం చేశారు.

# ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, డిసెంబర్ 10, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజ కవర్గం నెన్నెల మండలంలోని గొల్లపల్లి, ఘనపూర్, మైలా రం గ్రామాల్లో బుధవారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గ ం చిన్నయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామపం చాయతి అభివ ృద్ధికై బిఆర్ఎస్ పార్టీ బల పరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు డు పంజాల విద్యాసాగర్ గౌడ్, నాయ కులు ఇందూరి రమేష్, గడ్డర్, ఇందూరి శశికళ, బిఆర్ఎస్ పార్టీ సర్పం చ్, వార్డుఅభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులు ప్రారంభం



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 10 (జనం సాక్షి)** అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ అభివ ృద్ధి కమిటీ అభివ ృద్ధి పనులు బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర‌రేగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కోడూరు బిక్షపతి, స్థానిక కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ రావుమరియు డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి చైర్మన్ కోడూరు బిక్షపతి, ఆర్గనైజర్ దాసి రామ్ దేవ్, కోశాధికారి బైరి నాగరాజు, బైరి హరి నాథ్, ప్రచార కార్యదర్శి అవును రామ్మూర్తి ప్రజాపతి, కుమార్ స్వామిబాయికాడి, ఆవు నూరి నాగరాజు, పూజారి శ్యామ్, ఆవునూరి రవి, శీను తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ ఎన్నికల నిర్వహణకై పకడ్బందీ ఎర్పాట్లు

# గ్రామాల్లో జోరుగా ఇంటింటి ప్రచారం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**గ్రామాల్లో ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది. గుర్తులు చూపెట్టి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరుపున ప్రచారం చేశారు. రెండో విడత ఎన్నికల్లో భాగంగా మోరంచపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీతోనే మోరంచపల్లె సంపూర? అభివ ృద్ధి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి నరెడ్ల తిరుపతి రెడ్డి, పరకాల మాజీ మార్కెట్ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి లు అన్నారు. మోరంచపల్లి ఇంటింటి ప్రచారంలో వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సహకారంతో ఇప్పటికే గ్రామంలో స్కూల్ బిల్డింగ్ కు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, రైతుల అందరూ ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఉన్న తమకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. మోరం చవాగు పొంగి ప్రాణనష్టం జరిగితే ఎవరు పట్టించుకోలేదని, ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిహారం ఇప్పించడం జరిగిందని, సాగునీటి కోసం కాలువ నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. తాము గెలిచిన వెంటనే గ్రామానికి మరిన్ని నిధులు మంజూరి చేయించి సంపూర? అభివ ృద్ధి చేసేందుకు క ృషి చేస్తామని, రాబో యే రోజుల్లో గ్రామాన్ని సంపూర?ంగా అభివ ృద్ధి చేస్తామని ఈ సందర‌రేగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను అధికారులు ఉత్సాహంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్10(,జనంసాక్షి)** ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు ఎటువంటి ఒత్తిడి లేకుండా, ఉత్సాహంగా తమ విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం పెంబి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర‌రేగా కలెక్టర్, కౌంటర్లవారీగా సిబ్బందిని, వారికి కేటాయించిన సామాగ్రి తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి దశ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినమని వివరించారు. త్వరగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రేపు ఉదయం సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. ఎన్నికల అనంతరం, వారికి అందించిన సామాగ్రి అంతటిని తిరిగి అధికారులకు అప్పజెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఏఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డిఓ రత్న కళ్యాణి, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, డిఈఓ భోజన్న, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణం సురక్షితంగా సాగేలా చూడాలి



**పెంబి డిసెంబర్ 10 (జనం సాక్షి)**గ్రామపంచాయతీ ఎన్నికల తొలి దశ పోలింగ్ సందర్భంగా నిర్మల్ జిల్లా సాధారణ పరిశీలకులు ఐయేష మస్రత్ ఖానం బుధవారం పెంబి మండలంలోని యాపాలగూడ గ్రామపంచాయతీని సందర్శించారు. పోలింగ్ సిబ్బంది నదిని దాటి పోలింగ్ కేంద్రాలకు చేరుకునే ప్రాంతాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు.యాపాలగూడలో పోలింగ్ బూత్‌కి చేరుకునే మార్గంలో వాగు ఉండడం వల్ల, స్థానికంగా తయారు చేసిన థర్మాకోల్ పడవను ఉపయోగించి సిబ్బందిని సురక్షితంగా తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏర్పాట్లను ఆమె సమగ్రంగా పరిశీలించి, సిబ్బంది ప్రయాణం ఎటువంటి ప్రమాదం లేకుండా జరుగాలన్న దిశగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేడు మొదటి విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, సిబ్బందికి రవాణా, భద్రత, కమ్యూనికేషన్ వంటి అన్ని ఏర్పాట్లు ఖచ్చితంగా సిద్ధంగా ఉండాలని స్థానిక ఎన్నికల నిర్వాహకులకు ఆదేశించారు. నదిని దాటే ప్రాంతంలో తగినంత సిబ్బంది, లైఫ్ జాకెట్లు, సపోర్ట్ రోప్స్ వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన సదస్సు



**ఆత్మకూరు, డిసెంబర్ 10 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలంలోని గ్రామపంచాయతీలలో పోటీ చేస్తున్న సర్పంచి, వార్డు సభ్యులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎన్నికల వ్యయమునకు సంబంధించిన ఒకరోజు శిక్షణా శిబిరము ఏర్పాటు చేయనైనది. అభ్యర్థులు ఎట్టి పరిస్థితులలోనూ ఎన్నికల నియమాలని ఉల్లంఘించకూడదని అలాగే నిబంధనల మేరకు మాత్రమే అభ్యర్థి ఖర్చు చేయవలసి ఉంటుందని ప్రత్యేక పరిశీలకులుగా వచ్చిన జిల్లా ఎన్నికల వ్యయ అధికారి దేవేందర్ తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఎం శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, సహాయక వ్యయ పరిశీలకులు అశోక్ అశోక్, ఎం పీ ఓ యోగిత వివిధ గ్రామాల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు రిటర్నింగ్ అధికారి స్టేజ్ టు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 15న సిఐటియు జెండాలు ఆవిష్కరించాలి



**పరకాల, డిసెంబర్ 10 (జనం సాక్షి):**18వ అఖిల భారత సిఐటియు మహాసభలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణంలో డిసెంబర్ 31 నుండి 2025 జనవరి 4 వరకు జరుగుతున్న నేపథ్యంలో వాటి జయప్రధానికి సూచికగా సిఐటియు జెండా ఆవిష్కరణలు ఈనెల 15న చేయాలని సిఐటియు హనుమకొండ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. బుధవారం రోజున స్థానిక అమరధామంలో సిఐటియు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం బోచ్చు ఆదామ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరించే కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించే జాతీయ మహాసభలు జయప్రదం కావాలని కాంక్షిస్తూ ఈనెల 15న జరిగే సిఐటియు జెండా ఆవిష్కరణలు చేయాలని చక్రపాణి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇటుక రమేష్, శనిగరపు మోహన్, తిక్క కమల్, ఓంకార్, మొగిలి, సంపత్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు వార్షికోత్సవ కార్యక్రమం

**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ లోని సీతారాంపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ప్రారంభించబడి 41 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శాఖ యందు శాఖ నిర్వహణ అధికారి నరసింహ స్వామి ఖాతాదారులతోవార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిం చారు.మంచిర్యాల రీజినల్ మేనేజర్ బాలచంద్ర పట్కి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీతారాం పల్లి శాఖ ఖాతాదారుల యొక్క మన్ననలను అందుకొంటూ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు లభ్యమయ్యే అన్ని ఆర్థిక సేవలను అందిస్తూ ముందుండాలని సూచిం చారు.తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల కంటే ప్రస్తుతం డిపాజిట్లపై అత్యధిక వడ్డీ లభిస్తుందని, ఖాతాదారులు తమ ఆర్థిక నిల్వలను బ్యాంకులో డిపాజిట్ చేసుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి నాగరాజు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



బెల్లంపల్లి, డిసెంబర్ 10, (జనంసాక్షి)బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాల, నెన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం డిఎంహెచ్ఓ అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం రికార్డులను, మందులను పరిశీంచారు. అనంతరం గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు సంబందించి వైద్య సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలలో పాల్గొంటున్న వైద్య సిబ్బంది, శిబిరంలో ఉన్న ఆశ కార్యకర్తలు సమయపాలన పాటించాలన్నారు. ఉదయం ఆరు గంటలకు వారికి కేటాయించిన కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్టులతో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అందరు యూనిఫామ్ లో ఉండాలని, మొబైల్ ఫోన్లను తీసుకువెళ్లరాదని ఆదేశించారు. వైద్య శిబిరములలో ఉన్న మందులను ఎక్స్పైరీ డేట్ లను చూసి తీసుకొని వెళ్లాలని, తీసుకొని పోతున్న మందుల వివరములను నమోదు చేసుకోవాలన్నారు. కోడ్ ఆఫ్ కండక్ట్ ఉన్నందున స్థానిక నాయకులతో గానీ, పరిచయమున్న వాళ్ళతో గాని మాట్లాడడం చేయరాదన్నారు. స్థానిక ప్రొసీడింగ్ ఆఫీసర్ కు రిపోర్టు చేయాలని ఎలక్షన్ సమయంలో, ఎలక్షన్ కౌంటింగ్ అయ్యేంత వరకు కేటాయించిన కేంద్రాలలో అందుబాటులో ఉండాలన్నారు. అత్యవసర మందులను నిల్వ ఉంచుకోవాలని, 108 సిబ్బంది ఫోన్ నెంబర్ను ఉంచుకోవాలన్నారు. ఆర్బిఎస్కే టీములు ఆయా కేంద్రాలలో అందుబాటులో ఉండాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, గర్భవేతుల నమోదు, టీకాలను 100% పూర్తి చేయాలని, అసంక్రమణ వ్యాధులు, డయాబెటిస్, బిపి, క్యాన్సర్లను నిర్ధారణ చేయాలన్నారు. వాతావరణ మార్పులతో వచ్చు వ్యాధులను గుర్తించి చికిత్సలు అందించాలన్నారు. ప్రభావిత ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇవాంజిలీ, నెన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్ సుశీల, ఫార్మసిస్టు నారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకి ఆర్థిక సహాయం అందజేత



**ములుగు ప్రతినిధి,డిసెంబర్ 10(జనంసాక్షి).**తెలంగాణ ప్రభుత్వం పోలీస్ మహిళా భద్రతా విభాగంలో భాగంగా మహిళలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొంధించేందుకు భరోసా సెంటర్ లను ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లలూ వారు ఎదుర్కుంటున్న లైంగిక మరియు అత్యాచార హింసలు వంటి వేధింపులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకోని బాదితులకు వన్ స్టాప్ సొల్యూషన్ గా పనిచేస్తున్నాయి. మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో భరోసా కల్పించే దిశగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన ఈ భరోసా కేంద్రం విజయవంతంగా పనిచేస్తుంది. సంబంధిత కేసులను త్వరగా మరియు సమర్ధవంతంగా నిర్వహించేలా ఒకే పై కప్పు కింద వివిధ సేవలను అందించడంతో పాటు మానసిక చికిత్స, కౌన్సిలింగ్, మెడికల్, లీగల్, ప్రాసిక్యూషన్ వంటి సేవలు భరోసా కేంద్రం అందిస్తుంది. ఇటీవల ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినటువంటి వివిధ సంఘటనలలో బాదితులకు భరోసా అసిస్టెంట్ ఫండ్ నుండి జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు భరోసా నోడల్ ఆఫీసర్ ఈ కిశోర్ కుమార్(డిఎస్పి ), ఇంచార్జ్ రాజ్యలక్ష్మి యం (ఎస్ఐ), సెంటర్ కోఆర్డినేటర్(అనూష), మరియు భరోసా సిబ్బంది భాదితులకి ఆర్థిక సహాయం అంధించడం జరిగింది. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఇద్దరు భాదితులకి పై చదువుల నిమిత్తం అయ్యే ఖర్చులను ఆర్థిక సహాయంగా ఇస్తానని భరోసా నోడల్ ఆఫీసర్ ఈ కిశోర్ కుమార్ (డిఎస్పి ), గారు తెలపడం జరిగింది. భరోసా సెంటర్ ఇంచార్జ్ రాజ్యలక్ష్మి. యం. (ఎస్ఐ) మాట్లాడుతూ ములుగు జిల్లాలో భరోసా సిబ్బంది వివిధ అవగాహన సదస్సులు మరియు హోమ్ విసిట్స్(భాదితుల) నిర్వహిస్తున్నారు అని తెలియజేయడం జరిగింది.

## కారోబార్ పిట్టల రాజు ముదిరాజ్ కు పితృవియోగం



**నెక్కొండ, డిసెంబర్ 10( జనం సాక్షి**నెక్కొండ మండలం కేంద్రంలోని చిన్న కోర్పోల్ గ్రామానికి చెందిన కారొబార్ పిట్టల రాజు ముదిరాజ్ తండ్రి పిట్టల బిక్షం ముదిరాజ్ అనారోగ్య రీత్యా అకాల మరణం చెందడం జరిగింది.విషయాన్ని మెపా నెక్కొండ మండల బాధ్యులు అన్నెబోయిన శ్రీను ముదిరాజ్ సమాచారం మేరకు మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై మృతదేహానికి పూలమాలలు వేసి జోహార్ పిట్టల బిక్షం ముదిరాజ్,అమర్ రహే పిట్టల బిక్షం ముదిరాజ్ అంటూ నివాళులు అర్పించిన కుమారుడు పిట్టల రాజు ముదిరాజ్ ను పరమార్శించారు.అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ..పిట్టల రాజు ముదిరాజ్ జాతి పట్ల అభిమానం ఉన్న వ్యక్తి అని ఇలాంటి రాజు కు తండ్రి చనిపోవడం బాధాకరం అని,వీరి కుటుంబానికి మెపా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు దొంతరబోయిన నాగేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష?, నర్సంపేట బాధ్యులు నూనె రంజిత్, పెండ్యాల స్వామి,నెక్కొండ మెపా బాధ్యులు అన్నెబోయిన శ్రీను,ఇనుగుర్తి మెపా బాధ్యులు మాలి అశోక్ ముదిరాజ్చిన్న కోర్పోల్ కుల పెద్దమనిషి పిట్టల సాంబయ్య,చిరబోయిన యాకంభ్రం, చిరబోయిన నాగార్జున్,చిరబోయిన యాదగిరి,ఇండ్ల శ్రీనివాస్, ఇండ్ల యాకన్న,ఇండ్ల సతీష్, ఇండ్ల పాపయ్య,మారబోయిన రాజు,ఎదురబోయిన కొమ్మాలు, అన్నెబోయిన శ్రీను,అన్నె బోయిన పెద్దరాజు, అన్నెబోయిన రాజశేఖర్,అన్నెబోయిన ప్రశాంత్ ముదిరాజ్ లతో పాటు కుల పెద్దలు, బంధువులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత




**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 10 ( జనం సాక్షి)** అంతర్జాతీయ మానవ హక్కుల రోజు సందరరేగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ మరియు హ్యూమన్ రైట్స్ అడ్వకెసి అడ్వైసరీ సంయుక్తంగా న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు అపరా?దేవి, నారాయణ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి, మాట్లాడుతూ "మానవ హక్కుల రోజు సందరరేగా శుభాకాంక్షలు తెలియజేశారు. మానవాళికి సమానత్వం, స్వేఛ్ఛ, గౌరవం అనే విలువలను బలపరచిన రోజు. ఈ రోజును ప్రతి సంవత్సరం మనం గుర్తు చేసుకోవడం యొక్క ప్రధాన ఉద్దేశ్యం సమాజంలోని ప్రతి మనిషికి హక్కులు, స్వేఛలు, న్యాయం చేరేలా కృషి చేయడం అని తెలిపారు. మానవ హక్కులు అంటే మతం, కులం, వర?ం, లింగం, ఆర్థిక స్థితి ఎలా ఉన్నా పతి మనిషి పుట్టుకతోనే పొందే హక్కులు.జీవన హక్కు, విద్య హక్కు, వ్యక్తిగత స్వేఛ్ఛ, భావప్రకటన స్వేఛ్ఛ, సమానత్వం ఇవన్నీ మానవ హక్కుల పునాది సూత్రాలు అని తెలిపారున్యాయవ్యవస్థ పాత్రన్యాయమూర్తులుగా, న్యాయవాదులుగా, న్యాయవ్యవస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిరక్షకులు అని తెలిపారు."న్యాయం ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలి అని ఈ సందరరేగా తెలిపారు."ఈ సందరరేగా వరంగల్ జిల్లా ట్రిబ్యునల్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ"మన రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా న్యాయం అందించే ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా, మరియు అందరికీ అందుబాటులో ఉండేలా పనిచేయడం మన బాధ్యత అని తెలిపారు.వరంగల్ జిల్లా మూడవ అదనపు న్యాయమూర్తి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ "స్త్రీలపైన, బాలలపైన హింసదళితుల, వెనుకబడిన వర్గాల మీద వివక్ష, సైబర్ నేరాలు, ట్రాఫికింగ్, వ ృద్ధుల, కార్మికుల, వికలాంగుల హక్కుల నిర్లక్ష్యంఇవన్నీ మనం న్యాయపరంగా, సామాజికంగా, నైతికంగా ఎదుర్కోవాల్సిన సవాళ్లు.మన అందరి బాధ్యతమానవ హక్కులను కేవలం చట్టపుస్తకాల్లో కాకుండా ప్రతిదిన జీవితంలో ఆచరణలో పెట్టాలి అని తెలిపారు.న్యాయవ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, ప్రభుత్వం, ప్రజలందరూ కలిసినప్పుడే మానవ హక్కులు రక్షించబడతాయి అని తెలిపారు.'పేదరికం కారణంగా విద్య, వైద్యం అందక నిరక్షరాస్యత తమ బాల్యాన్ని బాలకార్మికులుగా మార్చుకోరాదని న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి వారు అక్షరాస్యులుగా, వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవచ్చునని తెలియజేశారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు కోర్టులే కాకుండా మానవ హక్కుల కమిషన్ లు కూడా క ృషి చేస్తున్నాయని తెలియజేశారు. ఎటువంటి న్యాయ సలహాల కైననూ న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ పరంగా లబ్ధి పొందాలని తెలియజేశారు.మానవ హక్కుల పరిరక్షణకు అంకిత భావంతో పనిచేస్తేనే న్యాయం నిజమైన అర్థాన్ని పొందుతుంది అని వరంగల్ హనుమకొండ జిల్లాల కార్యదర్శులు ఏ.ప్రదీప్ జి.రామలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ మెంబర్ భైరపాక. జయాకర్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలస.సుధీర్, హ్యూమన్ రైట్స్ అడ్వకేసి అడ్వైజరి సత్య, కొంగర అనీల్ కుమార్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.వరంగల్ జిల్లా బార్ ప్రెసిడెంట్ సుధీర్ మాట్లాడుతూ "మానవ హక్కుల విలువలను మనం కాపాడుదాం, సమాజాన్ని మరింతన్యా యసమ్మతంగా, సమానత్వంతో నిండినదిగా తీర్చిదిద్దుదాం అని తెలిపారు.

# గోనెల శరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**నడికూడ, డిసెంబర్ 10 (జనం సాక్షి):** నడికూడ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గోనెల శరత్ బ్యాట్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు,ప్రజలకు పిలుపునిచ్చారు.బుధవారం పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నడికుడ గ్రామంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందరరేగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సాధ్యం కానీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని అన్నారు .ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎన్నికల్లో ఇచ్చిన హామీలేమయ్యాయని నిలదీయా లన్నారు.బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ దొంగ హామీలను నమ్మి మోసపోవద్దు

## హన్మకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రాం రెడ్డి



**ఆత్మకూరు, డిసెంబర్ 10 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకుంటామని హన్మకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంక ్ర టాం రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూ రు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి- రాజును గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఇనుగాల మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో ఎలాంటి అభివ ృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు. బీ ఆర్ ఎస్ నాయకులు అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి జనాలను పీడించారని అన్నారు. బీ ఆర్ ఎస్ నాయకులు మళ్లీ కల్లబొల్లి మాటలతో సెంటిమెంటు డైలాగులతో జనాలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలను ఆరంభించారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకం సంక్షేమ, అభివృద్ధికి విశేషంగా క ృషి చేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సర్కారుపై ఉన్న నమ్మకమే తెలంగాణ రైజింగ్‌కు లభించినా స్పందన నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీయే స్థానిక సంస్థల్లో అధికారంలోకి వస్తే గ్రామాలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులనే గెలిపించాలని ఈసందరరేగా ఇనుగాల పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక



**చెన్నారావుపేట, డిసెంబర్ 10 (జనంసాక్షి):** మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు షేక్ మున్నా, సప్పట్ల నర్సింగంలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవిలు గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ముడుసు శ్రీకాంత్, కడారి సాయిలు, గ్రామ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, ఉపాధ్యక్షులు పల్లకొండ తిరుపతి, మంగళగిరి సదయ్య, శీలం శంకర్,రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పై అభ్యర్థులకు అవగాహన



**నడికూడ, డిసెంబర్ 10 (జనం సాక్షి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యులు తప్పక ఎన్నికల నియమావళిని పాటించాలని ఎంపీడీవో రామక ృష? అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలో రైతు వేదికలో సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికల వ్యయంపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థికి 150000 లోపు, వార్డు మెంబర్లకు 30000 రూపాయల లోపు ఖర్చు పెట్టుకోవాలని సూచించారు. వ్యయ పరిశీలన అధికారి దుర్గారావు మాట్లాడుతూ ఎన్నికల వ్యయంపై 1 టు 4 బుక్లెట్ ఎలా నింపాలో వివరించారు. అభ్యర్థులు ప్రచారం కొరకు వెహికల్ పర్మిషన్ తహసిల్దార్ దగ్గర అనుమతి తీసుకోవాలని తహసిల్దార్ రాణి తెలిపారు. అభ్యర్థులు ర్యాలీ చేపట్టినట్లయితే ముందస్తుగా పోలీస్ అనుమతి తీసుకోవాలని ఎస్ఐ రమేష్ సూచించారు. ఎఫ్ ఎస్ టి టీం ఆఫీసర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తహసిల్దార్ అనుమతించిన వెహికల్ మాత్రమే ప్రచారం కొరకు ఉపయోగించాలని, పార్టీ గుర్తులు ఎక్కడ ప్రదర్శించకూడదని తమకు కేటాయించిన గుర్తులతోనే ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. గుడి, చర్చి, మసీదు, ప్రభుత్వ కార్యాల యాల్లో ఎక్కడ సమావేశాలు నిర్వహించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మార్గవీ రెడ్డి, సహాయకులు గ్రామాల కార్యదర్శిలు, సర్పంచి, వార్డు మెంబర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం

**నల్లబెల్లి, డిసెంబర్ 10 (జనంసాక్షి):** గ్రామాల అభివ ృద్ధి బిజెపి తోనే సాధ్యమని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా మండలంలోని ఆసరెల్లి గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బానోత్ వీరన్న గెలుపు కోసం జరిగిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా గ్రామ సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సమస్యల పరిష్కారం జరగాలంటే బిజెపి బలపరిచిన అభ్యర్థి బానోత్ వీరన్న కత్తెర గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. బానోతు వీరన్న చదువుకున్న యువకుడని అతనికి యువత అండగా ఉండి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్, ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి యాదగిరి, సీనియర్ నాయకుడు బచ్చు వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పట్టణ సమస్యలు పరిష్కరించండి

**పరకాల, డిసెంబర్ 10 (జనం సాక్షి):** పరకాల పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పరకాల పట్టణ కమిటీ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలో ప్రధాన రోడ్లపై, బస్టాండ్ చుట్టుపక్కల పండ్ల బండ్లు ఉండడం వల్ల ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని ,పట్టణంలో రెండో వార్డులో రోడ్డు, డ్రైనేజీ లేక తీవ్రమైన ఇబ్బందలకు గురవుతున్నారనీ కమిషనర్ కు వివరించారు .పట్టణంలో ఉన్న 22 వార్డుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పరకాల పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్ పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్ష పదవికి రాజీనామా

**శాయంపేట, డిసెంబర్ 10 ( జనం సాక్షి)** శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మణరావు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను అని తెలిపారు. కొన్ని స్వంత కారణాల వల్లనే రాజీనామా చేస్తున్నాను తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ త్వరలోనే మీడియా వారికి తెలుపుతానని అన్నారు.

# ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది








**దస్తూరాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుండి కేంద్రం వద్ద ఎన్నికల సిబ్బంది తో ప్రాంగణం అంతా నిండి పోయింది. పంపిణి కేంద్రం నిర్వాహకులు ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద నుండి ఎన్నికల సామాగ్రి ని పోలింగ్ కేంద్రాలకు తరలించే విదంగా సామాగ్రి ని భద్రపరిచి ఉంచారు. ఎన్నికల సిబ్బంది వారి వారి సామాగ్రి తో పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లే విదంగా వాహన సౌకర్యం కల్పించడం జరిగింది. సిబ్బందికి ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు వారి వారి సామాగ్రి తో కేంద్రాలకు తరలి వెళ్లారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందితో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పర్యవేక్షిస్తున్నారు.



## వేతనాలు నెలవారీగా చెల్లించాలి

**శ్రీనివాసచారి డిమాండ్**

**ఖానాపూర్ డిసెంబర్ 10 (జనం సాక్షి) :** రాష్ట్ర వైద్య ఉద్యోగులకు నెలవారీగా వేతనాలు చెల్లించాలని ఆ సంఘం రాష్ట్ర ఉప కార్యదర్శి శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆలస్యం అవుతున్న వేతనాలకు నిరసనగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైద్య విధాన పరిషత్ రద్దు చేసి, ఆ స్థానంలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేసి ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీ మాధవ్, డాక్టర్ స్వర్ణ రెడ్డి, నిస్సి మేరీ, గ్రేడ్-1 సూపర్వైజర్, సంగీత, గ్రేడ్ -2 సూపర్వైజర్, దేవదాయ మని, మమత, స్వరూప, సహిన, భాగ్యలక్ష్మి, విజయ్ కుమార్, మాజీద్ పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరగాలి



**దస్తూరాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎన్నికల అధికారి అయేషా మస్రత్ ఖానం సందర్శించారు. ఎన్నికల వేళ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఎన్నికల సామాగ్రి పంపిణి ఏర్పాట్లను పరిశీలన చేశారు. ఎన్నికల వేళ ఎటువంటి అల్లర్లు జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలు జరగకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమం లో తహసీల్దార్ యాదవ రావ్, ఎంపీడిఓ అరుణ పాల్గొన్నారు.

## రాజకీయ పుకారు.. అభ్యర్థుల బేజారు

**ఛీ.. ఛీ.. ఇదేం రాజకీయం అంటున్న ప్రజలు**



**బెల్లంపల్లి, డిసెంబర్ 10, (జనంసాక్షి) :** రాజకీయ పుకార్లు సర్పంచ్ అభ్యర్థులను బేజారు చేస్తున్నాయి. అభ్యర్థులు కుమ్మక్కు అయ్యారనే ఆరోపణల పుకార్లకు తెర లేపడంతో అభ్యర్థులు పరేషాన్ అవుతున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి డబ్బులు తీసుకొని పోటీ నుంచి తప్పుకున్నాడనే పుకార్లు షికారు చేయడంతో బిఆర్ఎస్ అభ్యర్థి ఎండీ ఇబ్రహీం బుధవారం నెన్నెల గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న హనుమాన్ ఆలయానికి వచ్చి ప్రమాణం చేసి ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. ఎవరైతే ఫేక్ న్యూస్ క్రియేట్ చేశారో వారు వచ్చి నిరూపించాలని, ఒకవేళ తాను కుమ్మక్కు అయినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. నిరూపించకపోతే ఆరోపణలు చేసిన, చేయించిన నాయకులు ఓటమి ఒప్పుకున్నట్టే అన్నారు. తాను తెలంగాణ రాష్ట్ర సాధనకోసం బిఆర్ఎస్ పార్టీలో చేరానని, బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో ఎన్నికల రంగంలో దిగానని అన్నారు. తాను గత పదిహేడు సంవత్సరాలుగా వార్డు సభ్యునిగా, ఉప సర్పంచ్ గా, మండల కో అప్షన్ సభ్యునిగా, తన భార్య సర్పంచ్ గా నెన్నెల గ్రామానికి సేవ చేశామని అన్నారు. ప్రజల్లో అభిమానాన్ని చూసి తట్టుకోలేక ఓటమి భయంతో ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి ఎన్నికల్లో లబ్ది పొందుదామని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. తనను ప్రజాభిమానంతో ఎదురుకునే సత్తా లేకనే పుకార్లను షికారు చేయిస్తున్నారని అన్నారు. కాని ప్రజలు తననే గెలిపిస్తారనే ధీమా వ్యక్తం చేశారు.

## బిజెపి అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి

**ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు**



**కొ మరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 10 ( జనం సాక్షి) :** స్థానిక సంస్థల కు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి మరింత సాధ్యపడుతుందని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు అన్నారు. బుధవారం కొమరం భీం ఆసిఫా బాద్ జిల్లా దేహగం మండలంలోని ఐనం, కొత్మర్, జెండా గూడ, రాళ్ల గూడ గ్రామాల్లో ఎమ్మెల్యే హరీష్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే సాధ్యపడిందని అన్నారు. గ్రామాల్లో మురికి కాలువలు, సిసి రోడ్లు, పారిశుధ్య నిర్వహణ, పేదలకు సన్న బియ్యం కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు, ఎంపీటీసీ, జెడ్పిటిసి లకు ఎన్నికలు నిర్వహించలేని దుస్థితిలో కొట్టమిట్టాడుతుందని విమర్శించారు. కోర్టులు మొట్టికాయలు వేస్తే కానీ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధపడిందన్నారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు వెంట పార్టీ మండల ఇంచార్జ్ కొప్పుల శంకర్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల వెబ్ కాస్టింగ్‌ను నిశితంగా పరిశీలించాలి

వెబ్ కాస్టింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని తెలిపారు.తప్పనిసరిగా షిఫ్టులవారీగా పోలింగ్ సిబ్బంది,పోలింగ్ ఏర్పాట్లను, రేపటి రోజున పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.వెబ్ కాస్టింగ్ లో లోపాలు తలెత్తితే వెంటనే ఆయా పోలింగ్ కేంద్రాల అధికారులను సంప్రదించి వెబ్ కాస్టింగ్ పునరుద్ధరణ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణలో డిపిఓ శ్రీనివాస్,ఈడిఎం నదీమ్,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీపీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

మైక్రో అబ్జర్వర్ లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశారు. జిల్లాలోని మొదటి విడత లో గల 85 గ్రామ పంచాయతీలు 731 వార్డు స్థానాలకు, మరియు రెండవ విడత 114 గ్రామ పంచాయతిలు, 984 వార్డులకు గాను ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, పి.ఓ.,లను ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. రెండవ విడతలో 2658, మూడవ విడతలో 2377 మంది అలాగే మొదటి విడతలో 30 ,రెండవ విడతలో 42, మూడవ విడతలో 28 మంది మైగ్రో అబ్జర్వర్ల ను మరియు పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో డిసిఓ నీరజ, డీపీఓ కల్పన, లీఫ్ బ్యాంక్ మేనేజర్ రాజు, డీఈవో రంగయ్య నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు పోలీంగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు.

## పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**దస్తూరాబాద్, డిసెంబర్ 10 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని ఏఎస్పీ రాజేష్ మినా, ఏ ఎస్పీ ఉపేందర్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రం వద్ద ఏర్పాటు చెసిన కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది కి తగు సూచనలు చేశారు. ఎన్నికల విధులు నిర్వహణలో ఎటువంటి లోపాలు జరగకూడదు అని ఆయన అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనుమానీతులను పోలింగ్ కేంద్రాల లోపలికి అనుమతి ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 29 గ్రామాల సర్పంచుల బరిలో 90 మంది అభ్యర్థులు

- ఒక గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం..
- 258 వార్డు సభ్యులకు 35 ఏకగ్రీవం...
- 223 వార్డు సభ్యుల స్థానాలకు 529 మంది అభ్యర్థులు బరిలో...
- చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి వెంకట శివానంద్...



**చెన్నారావుపేట, డిసెంబర్ 10 (జనం సాక్షి):** 29 గ్రామాల సర్పంచుల బరిలో 90 మంది సర్పంచ్ అభ్యర్థులు, 223 వార్డు సభ్యుల స్థానాలకు 529 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్ తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడవ విడతలో జరిగే రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా అమృతండా గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, 8 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమైనట్లు తెలిపారు. అలాగే 258 వార్డు సభ్యుల స్థానాలకు 35 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయని మిగిలిన 223 వార్డు సభ్యుల స్థానాలకు 529 మంది వార్డు సభ్యులు ఎన్నికల బరిలో ఉన్నట్లు తెలిపారు. మండలంలోని 16 చింతల తండా గ్రామంలో 1, 3, 4, 5, 6, 7, వార్డు సభ్యులు, అక్కల్ చెడ గ్రామంలో 7, 8 వార్డులు, బాపునగర్ లో 2 వ వార్డు, గొల్లభామ తండాలో 1, 2, 3, 4, 5, 6, 7, 8 వార్డులు, కందిగడ్డ తండా గ్రామంలో 1, 2, 3 వార్డులు, పత్తి నాయక్ తండ గ్రామంలో 7, 8 వార్డులు, తోపనగడ్డ తండ గ్రామంలో 1, 2, 3, 4, 7 వార్డులు, అమృతండా గ్రామంలో 1, 2, 3, 4, 5, 6, 7, 8 వార్డులు మొత్తం 35 వార్డులు ఏకగ్రీవమైనట్లు తెలిపారు. మిగతా 223 వార్డుల స్థానాలకు 529 మంది వార్డు సభ్యులు బరిలో ఉన్నారని ఈనెల 17న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## బెల్ట్ షాపు నడుపుతున్న వ్యక్తిపై కేసు

తొర్రూరు, డిసెంబర్ 10 (జనం సాక్షి) : అక్రమంగా మద్యం అమ్ముతున్నాడనే సమాచారం మేరకు తొర్రూరు ఎస్సై జి ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైడ్ లో సుమారు 150 లీటర్ల మద్యం పట్టుకున్నారు. విలువ సుమారు 80000 అని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున, ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన లేదా ఎవరైనా మద్యం షాపుల వారు, బెల్ట్ షాప్ ల వారికి మద్యం సప్లై చేసినట్లయితే చేసినట్లయితే వారిపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును వారు పేర్కొన్నారు.

## నీరుకుళ్ళలో పర్యటించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా



**ఆత్మకూరు, డిసెంబర్ 10 (జనం సాక్షి):** బిఆర్ఎస్ అభ్యర్థి తడక నీరజ- శ్రీనివాస్ గౌడ్ బ్యాట్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నీరుకుళ్ళ గ్రామ ప్రజలను కోరారు.పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం గ్రామంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోల్లోజు కుమారస్వామి, కాంతాల కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ అర్షం బలరాం,అర్షం మధుకర్, కాకాని శ్రీధర్, ఎన్నపురెడ్డి రాజిరెడ్డి, అంకతి సదయ్య, వంగేటి వేణు, న్యాతిని ప్రవీణ్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా గ్రామ పార్టీ అధ్యక్షునిగా బీసు నాగరాజు ఎంపిక



**పెద్దవంగర డిసెంబర్ 10(జనం సాక్షి) :** ఏకగ్రీవంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎంపికయ్యారు బుధవారం మండలంలోని బొమ్మకల్ గ్రామం లోమాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, విక్రమ్ రెడ్డి రవిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షునిగా బీసు నాగరాజు ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు ఈ సందర్భంగా బిసు నాగరాజు మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలం ప్రధాన కార్యదర్శి పోడిశెట్టి సైదులు, మండల యూత్ అధ్యక్షులు హరికృష్ణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాసూమ్ అలిలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 10 (జనం సాక్షి)** : పోచమ్మ మైదానం సమీపాన గల ఎల్ బి నగర్ లోని మాసూమ్ అలి లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించినారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ధాక్టర్ బి వి ఎన్ స్వామి అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో అతిధిగా పాఠశాల పూర్వ విధ్యార్ది డాక్టర్ కొణతం కృష్ణ విచ్చేసి మానవ హక్కుల గురించి మాట్లాడారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం హక్కుల మూల స్తంబాలు అని జాతి,మతం,రంగుతో సంబంధం లేకుండా అందరికి హక్కలుంటాయని అన్నారు.ఈ సందర్భములో మాసూమ్ అలి పాఠశాల పూర్వ విధ్యార్ధి మాజీ కేంద్ర సమాచార శాఖ కమీషనర్ ప్రొఫేసర్ మాడభూషి శ్రీధర్ సౌజన్యంతో నోట్ బుక్స్,పెన్సిల్స్ అందచేయడమే కాకుండ పాఠశాల గ్రంధాలయానికి పుస్తకాలు అందచేశారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు దాత మాడభూషి శ్రీధర్ కు కృతతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కనకయ్య, కమలాకర్ రావు, రయ్యాల శ్రీధరాచార్యులు , దేవేందర్, మోహాన్, బాష్కర్ తదితరులు పాల్గోన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించిన సాధారణ పరిశీలకులు, జిల్లా కలెక్టర్..



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 10(జనంసాక్షి):** గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాల మాయాదేవి తో కలసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు. బుధవారం వరంగల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వర్ధన్నపేట మండల పరిషత్ కార్యాలయం, రాయపర్తి జెడ్పిహెచ్ఎస్ లో, పర్వతగిరి తెలంగాణ మోడల్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏర్పాటుచేసిన గ్రీన్ పోలింగ్ స్టేషన్లను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు పరిశీలించారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, నోడల్ అధికారులు సురేఖ, రవీశంకర్, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు కాటారం ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారులు ఎంపిక



**కాటారం డిసెంబర్ 10( జనం సాక్షి):** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ క్రీడాకారులు 19 సంవత్సరాల లోపు పిల్లలు అండ్ బాల్ టోర్నమెంట్లో ప్రతిభ చూపి టోర్నమెంట్ ఈనెల 12 నుండి 14 వరకు మహబూబ్నగర్ లో జరిగే టోర్నమెంట్ కు కాటారం ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారులు ఎంపికై నారు.రం చరణ్,. దేవేందర్ అభిషేక్ లు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఇట్టి ఎంపిక పట్ల కలశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి , సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం , పిడి మహేందర్ పిటి మంతెన శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్ డిప్యూటీ వార్డెన్ పాఠశాల కళాశాల బోధ నేతర సిబ్బంది ఉపాధ్యాయులు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

## భద్రకాళి బండ్ పై అభివృద్ధి పనులను పూర్తి చేయండి

**కమిషనర్ తో కలిసి బండ్ పై అభివృద్ధి పనుల పరిశీలించిన మేయర్**



**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 10(జనంసాక్షి):** భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి బండ్ పై తుది దశకు చేరుకున్న నిర్మిత పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించి వేగవంతం గా పూర్తి చేయుటకు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ భద్రకాళి బండ్ పై చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నందున వేగవంతం గా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ లు రవి కుమార్, మాధవి లత, ఏ ఈ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..నల్ల వినోద రమేష్**



**నిర్మల్ రూరల్, డిసెంబర్10,(జనంసాక్షి) :** లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తోన్న నల్ల వినోద రమేష్ ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామస్థులను కోరుతున్నారు. ఒక్కసారి నాకు అవకాశం ఇస్తే రాజురాను నిర్మల్ జిల్లాలో ఆదర్శ గ్రామంగా నిలబెడతా” అని వినోద రమేష్ హామీ ఇస్తున్నారు.గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిన ఈసారి ఒక్కసారి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నాడు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ముమ్మర ప్రచారం సాగిస్తున్న ఆయనుకేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, అలాగే ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో ప్రత్యేక నిధులు తెప్పించి గ్రామ అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళతానని భరోసా కల్పిస్తున్నారు.గ్రామంలో సిసీ రోడ్ల విస్తరణ, మురికి కాలువల నిర్మాణం, ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్ల ఏర్పాటు వంటి ప్రాథమిక సదుపాయాలను పూర్తి చేస్తానని హామీఇస్తూ వేడుకొంటున్నాడు ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తానని, గ్రామంలో ఉన్న చిన్న చిన్న సమస్యల్ని కూడా తక్షణమే పరిష్కరించే బాధ్యత తనదేనని చెబుతూ.ప్రచారంలోదూసుకెళ్తున్నాడు. గతంలో రెండుసార్లు పోటీచేసి ఓటమిపాలవ్వడంతో ఈసారి జరిగే ఎన్నికల్లో సానుభూతి పవనాలు ఆయనకే మెండున్నాయని పలువురు అంటున్నారు..